నర్మెటలో మాట్లాడుతున్న రాష్ట్ర విద్యాశాఖ అడిషనల్ డైరెక్టర్ ఉషారాణి

## ప్రభుత్వపాఠశాలలను బలోపేతం చేయాలి

### విద్యాశాఖ అడిషనల్ డైరెక్టర్ ఉషారాణి

నర్మెట, జూన్ 23: ప్రాథమిక విద్య విద్యార్థులకు పట్టుకొమ్మల్లాంటిదని రాష్ట్ర విద్యాశాఖ అడిషనల్ డైరెక్టర్ జీ ఉషారాణి అన్నారు. మండలంలోని వెల్దండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న యంగ్ ఇండియా సమ్మర్ క్యాంపును శుక్రవారం ఆమె పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. అనంతరం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో టీచర్ల శిక్షణ శిబిరానికి హాజరై మాట్లాడారు. ప్రతి టీచర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గుణాత్మక విద్య అందించి తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం పెంచాలన్నారు. ప్రాథమిక స్థాయిలో నాణ్యమైన విద్యను అందిస్తే ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం అవుతాయన్నారు. అనంతరం నూతన పాఠ్య పుస్తకాలను, యూనిఫామ్స్‌ను వివిధ పాఠశాలల ఉపాధ్యాయులకు అందించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి భోజన్న, ఎంఈవో మడిపల్లి అయిలయ్య, వయోజన విద్య జిల్లా సమన్వయ కర్త విజయ్‌కుమార్, సమ్మర్ క్యాంపు ఇన్‌చార్జి అంజిరెడ్డి పాల్గొన్నారు.

## విద్యార్థులకు గుణాత్మక విద్యనందించాలి

బచ్చన్నపేట, మే 23: విద్యార్థులకు గుణాత్మక విద్యనందించడంతోపాటు వారిని ఉన్నతులు తీర్చిదిద్దేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని మండల విద్యాధికారి ఇర్రి వెంకట్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులకు ఐదో రోజు వృత్తి శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ మండలంలోని ప్రాథమిక పాఠశాలల్లో పని చేసే 90 మంది ఉపాధ్యాయులకు ఐదు రోజులు శిక్షణ ఇచ్చామన్నారు. తరగతి గదుల్లో విద్యార్థులకు సులభ పద్ధతిలో పాఠాలు బోధించి మంచి ఫలితాలు సాధించాలని కోరారు. తద్వారా పాఠశాలలను బలోపేతం చేయాలని పేర్కొన్నారు.

మృతుడి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న తాటికొండ రాజయ్య

## మృతుల కుటుంబాలకు పరామర్శ

రఘునాథపల్లి, మే 23: మండలంలోని నిడిగొండకు చెందిన కొమ్మగడ్ల కృష్ణ, వెల్ది గ్రామానికి చెందిన నూనెముంత యాదగిరి ఇటీవల మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య శుక్రవారం మృతుల కుటుంబసభ్యులను పరామర్శించారు. మృతుల చిత్రపటాలకు నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థిక సాయం అందించారు. పరామర్శించిన వారిలో బీఆర్ఎస్ మండల ఇన్‌చార్జి ఎర్రోళ్ల కుమార్‌గౌడ్, మండల కో-ఆర్డినేటర్ ముసిపట్ల విజయ్, నాయకులు, మాజీ సర్పంచ్ పెండ్లి మల్లారెడ్డి, కావటి రాజయ్య, దున్నపోతుల సత్తయ్య, తిరుమల్‌రెడ్డి, కావ టి చంద్, మార్కల మహేందర్, బాల్నే పరశురాములు, రాసమల్ల కొమురయ్య ఉన్నారు.

## కొనసాగుతున్న ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ

జనగామ చౌరస్తా, మే 23 : ఇంటర్మీడియట్ థియరీ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు శుక్రవారం జిల్లాలో ప్రశాంతంగా కొనసాగినట్లు డీఐఈవో జితేందర్‌రెడ్డి తెలిపారు. జిల్లాలోని 10 పరీక్ష కేంద్రాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జనరల్, ఒకేషన్ విభాగం ఫస్టియర్ విద్యార్థులకు పరీక్ష నిర్వహించినట్లు పేర్కొన్నారు. జిల్లావ్యాప్తంగా 378 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా 344 మంది హాజరయ్యారని, మరో 34 మంది విద్యార్థులు గైర్హాజర్ అయినట్లు సూచించారు. అదేవిధంగా మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు సెకండ్ ఇయర్ విద్యార్థులకు పరీక్ష నిర్వహించినట్లు తెలిపారు. జిల్లావ్యాప్తంగా 55 మంది విద్యార్థులు పరీక్ష రాయల్సి ఉండగా 49 మంది హాజరయ్యారని, మరో ఆరుగురు గైర్హాజర్ అయినట్లు పేర్కొన్నారు. ఫ్లయ్యింగ్ స్క్వాడ్ బృందాలు జిల్లాలోని కొడకండ్ల, దేవరుప్పుల పరీక్ష కేంద్రాల్లో తనిఖీలు నిర్వహించగా, డీఈసీ మెంబర్లు జనగామ, స్టేషన్ ఘన్‌పూర్‌లో ఉన్న పరీక్ష కేంద్రాలను సందర్శించినట్లు డీఐఈవో జితేందర్‌రెడ్డి తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED FEMALE TELECALLERS

jobs Apply Now!

★Urgent Requirement for Female Tele-Callers in Corporate DSA Office Salary+Incentives etc., Job Location: Hanamkonda. Cont: +91 8886426539.
NTW-7713

CHANGE OF NAME
I, NAMPALLI RAJ KUMAR (New Name) R/o H.No. 1-2-128, RahamathNagar, Kazipet, Hanumakonda District-506003, Telangana State, Have Changed my name from NAMPELLY RAJKUMAR (Old Name), To NAMPALLI RAJ KUMAR (New Name) and Solemnly Declare.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

# తిరోగమనంలో సాగు విస్తీర్ణం

- గత ఏడాదితో పోలిస్తే జిల్లాలో తగ్గిన సాగు అంచనాలు
- వానకాలానికి ఖరారైన ప్రణాళిక
- 3.49 లక్షల ఎకరాల్లో సాగుకు వ్యవసాయ శాఖ అంచనా
- వరి 2.15 లక్షల ఎకరాలు, పత్తి 1.25 లక్షల ఎకరాలు
- 44 వేల క్వింటాళ్ల వరి విత్తనాలు, 5 లక్షల పత్తి ప్యాకెట్లు అంచనా

జనగామ, మే 23 (నమస్తే తెలంగాణ) : పంటల సాగు విస్తీర్ణం జిల్లాలో ఏటేటా తగ్గుముఖం పడుతున్నది..పూర్తిస్థాయిలో సర్కారు నుంచి పెట్టుబడి సాయం అందకపోవడం.. రిజర్వాయర్లలోకి దేవాదుల నీరు విడుదల కాకపోవడం.. భూగర్భ జలాలు అడుగంటడం వంటి కారణాలతో విస్తీర్ణం తిరోగమన దిశగా పయనిస్తున్నది. పంటల సాగుపై రైతులు మునుపటి మాదిరిగా ఆసక్తి చూపడం లేదు. ఫలితంగా గత ఏడాది సాగు విస్తీర్ణం అంచనాల కంటే ఈసారి గణనీయంగా తగ్గిస్తూ వ్యవసాయశాఖ అధికారులు వానకాలం ప్రణాళికను ఖరారు చేశారు. బీఆర్ఎస్ హయాంలో మాదిరిగా దేవాదుల నీళ్లు అందుతాయని రైతులు పంటలు సాగు చేస్తే ఆశలు అడియాశలయ్యాయి. సాగు నీరందక పంటలు ఎండిపోయి పెట్టిన పెట్టుబడులు కూడా రాక తీవ్ర నష్టం వాటిల్లింది. వివిధ కారణాల దృష్ట్యా గత ఏడాది వానకాలం సాగు కంటే ఈసారి పంటల విస్తీర్ణం తగ్గుతుందని వ్యవసాయ అధికారులు అంచనాకు వచ్చారు. వానకాలం పంటల సాగుకు రైతులు దుక్కులు దున్ని సిద్ధమవుతుండగా.. ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు సహా నేల స్వభావాన్ని బట్టి ఏయే పంటలు ఎంతెంత విస్తీర్ణంలో సాగయ్యే అవకాశం ఉందో వ్యవసాయ శాఖ అంచనా వేసి యాక్షన్‌ప్లాన్ ఖరారు చేసింది. జిల్లా వ్యాప్తంగా ఈ వానకాలం సీజన్‌లో అన్ని రకాల పంటలు కలిపి 3.49 లక్షల ఎకరాల్లో (గత ఏడాది 3.70 లక్షల ఎకరాల గానూ ఈసారి 21 వేల ఎకరాలు తక్కువ) పంటలు సాగవుతాయని అధికారులు అంచనా వేశారు. ప్రధానంగా 2.10 లక్షల ఎకరాల్లో వరి, 1.25 లక్షల ఎకరాల్లో పత్తి ( గత ఏడాది 1.45లక్షల ఎకరాలకు గానూ 20 వేల ఎకరాలు తక్కువ), 3,500 ఎకరాల్లో కంది (గత ఏడాది 10వేల ఎకరాలకు గానూ 6,500 ఎకరాలు తక్కువ), మక్కజొన్న 3,670 ఎకరాలు, కూరగాయలు 1010 ఎకరాల్లో, పెసర 700 ఎకరాల్లో, పొగాకు 500 ఎకరాల్లో, పండ్ల తోటలు 400 ఎకరాలు, వేరుశనగ 100 ఎకరాలు, జొన్న 30 ఎకరాలు, మినుములు 20 ఎకరాల్లో సాగవుతుందని భావిస్తున్నారు. ఇందుకుగానూ 5 లక్షల పత్తి ప్యాకెట్లు, 44,012 వేల క్వింటాళ్ల వరి విత్తనాలు, 70 క్వింటాళ్ల రెడ్‌గ్రాం, 50 క్వింటాళ్ల పల్లికాయ, 367 వేల క్వింటాళ్ల మక్కజొన్న, 1.5 క్వింటాళ్ల మిను ము లు మిగతా విత్తనాలు దశలవారీగా జి ల్లాలో అందుబాటులో ఉంటాయని వ్యవసాయశాఖ చెబుతున్నది. అదేవిధంగా జిల్లా వ్యాపితంగా 95,691 మెట్రిక్ ట న్నుల ఎరువులు అవసరం అవుతాయని అంచనా వేశారు. యూరి యా 26 వేల మెట్రిక్ టన్నులు అవసరం ఉండగా ప్రస్తుతం నాలుగు వేల మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉంది. డీఏపీ 5 వేల మెట్రిక్ టన్నులకు గానూ 790 మెట్రిక్ టన్నులు, పోటాష్ 3,529 మెట్రిక్ టన్నులకు 450, ఎస్ఎస్‌పీ 1,7 83 మెట్రిక్ టన్నులకు గానూ 590, కాంప్లెక్స్ ఎరువులు 10 వేల మెట్రిక్ టన్నులకు గానూ 2 వేల మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉంది.

### నకిలీ విత్తనాల నియంత్రణకు కలెక్టరేట్‌లో టోల్‌ఫ్రీ నంబర్

నకిలీ విత్తనాలు, ఎరువుల అమ్మకాలపై కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూం సహా ప్రత్యేకంగా టోల్‌ఫ్రీ నంబర్‌ను ఏర్పాటు చేశారు. విత్తన ప్యాకెట్లలో కృత్రిమ కొరత, లూజ్ సేల్, గ్రామాల్లో ప్రైవేటు వ్యక్తుల అమ్మకాలపై నిఘా పెంచారు. అథరైజ్డ్ ఫర్టిలైజర్ డీలర్ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేయడం, విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు విత్తన రకం, లాట్ నెంబర్, రశీదుపై డీలర్ సంతకం ఉండేలా చూసుకుని, పంట కోతలు పూర్తయ్యే వరకు దానిని జాగ్రత్తగా ఉంచాలని రైతులకు సూచిస్తున్నారు. విత్తన రకం కల్తీ, పంట దిగుబడి తగ్గిన సమయంలో విత్తనాలు అసలా, లేక కల్తీవా అని నిర్ధారించుకునే సమయంలో రశీదు తప్పని సరి అవసర పడుతుందని చె బుతున్నారు. జిల్లాలో తాత్కాలికంగా తనిఖీలు చేసి ఫర్టిలైజర్స్ దుకాణాల్లో రోజువారి అమ్మకాల నివేదిక సమర్పిచడంతో పాటు, రికార్డుల మెయింటెనెన్స్ ఉండేలా నిత్యం పర్యవేక్షిస్తున్నారు.

## బక్రీద్‌కు ఆవులను వధించొద్దు

జనగామ చౌరస్తా, మే 23 : బక్రీద్ పర్వదినం సందర్భంగా ముస్లింలు ఆవులను వధించి పండుగ జరుపుకోవద్దని ముస్లిం డెవెలప్‌మెంట్ కమిటీ జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది జమాల్ షరీఫ్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మజీద్‌లో నమాజ్ ముగిసిన అనంతరం జరిగిన సమావేశంలో జమాల్ షరీఫ్ మాట్లాడారు. ఆవు బలి నిషేధ చట్టం అమల్లో ఉన్నందున జిల్లాలోని ముస్లింలు చట్టప్రకారం నడుచుకోవాలని సూచించారు. బక్రీద్ సందర్భంగా ఆవు మాంసాన్ని విక్రయించినా, కొనుగోలు చేసినా, ఆవులను వధించినా చట్టప్రకారం శిక్ష అనుభవించాల్సి వస్తుందని సూచించారు. దీనిని ముస్లింలు గమనించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అలీముద్దీన్, అష్జల్, అబ్దుల్లా, మియాన్ భాయ్, మౌలానా అన్సర్, మన్నన్, బాబా, జహంగీర్, షకీల్, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించాలి : డీసీపీ

పటాకుల దుకాణంలో తనిఖీ చేస్తున్న రాజమహేంద్ర నాయక్

జనగామ చౌరస్తా, మే 23 : జిల్లా కేంద్రంలోని వస్త్ర, వ్యాపార, వాణిజ్య సముదాయాల నిర్వాహకులు తప్పనిసరిగా ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించాలని వెస్ట్‌జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని రద్దీ ప్రాంతాలతో పాటు ఆర్టీసీ బస్టాండ్, శ్రీలక్ష్మి షాపింగ్ మాల్, ఫైర్ క్రాకర్స్‌ను నిల్వ చేసే మూడు గోదాంలను ఏఎస్సీ పండేరి చేతన్ నితిన్‌తో కలిసి ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం అగ్నిమాపక శాఖ అధికారుల నుంచి వ్యాపార సముదాయాల నిర్వాహకులు ఎన్‌వోసి తప్పనిసరిగా కలిగి ఉండాలని తెలిపారు. వేసవి కావడంతో అగ్నిప్రమాదాలు సంభవించకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రమాదవశాత్తుగా సంభవించే అగ్ని ప్రమాదాల నుంచి రక్షించుకోవడానికి సేఫ్టీ కిట్స్‌ను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. నిబంధనలు పాటించనివారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ సీఐ పీ దామోదర్‌రెడ్డి, ఎస్సై చెన్నకేశవులు, అగ్నిమాపక శాఖ అధికారులు పాల్గొన్నారు.

## పేదల కోసం అభివృద్ధి, సంక్షేమ పథకాలు : కడియం

లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కడియం

రఘునాథపల్లి, మే 23: పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని, ఇందుకనుగుణంగా నిరంతరం కృషి చేస్తానని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన సమావేశంలో కల్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్‌లో 400 మంది లబ్ధిదారులకు రూ. 4 కోట్ల విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ రాష్ట్రం అప్పుల్లో ఉన్నా పేదల సంక్షేమ పథకాలను కొనసాగిస్తున్నట్లు తెలిపారు. రైతుల సంక్షేమం కోసం రూ.2 లక్షల పంట రుణ మాఫీతోపాటు పంటలకు మద్దతు ధర అందిస్తున్నామని, సన్న వడ్లకు బోనస్ ఇస్తున్నట్లు వివరించారు. కొనుగో లు కేంద్రాలకు వచ్చిన మొత్తం ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, ఇందులో సందేహాలు వద్దన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, తహసీల్దార్ మోహ్సిన్, ఆర్ఐ శరత్, మాజీ జడ్పీటీసీలు బొల్లం అజయ్, లింగాల జగదీష్‌చందర్‌రెడ్డి, నాయకులు లింగాజీ, మంద రమేశ్, కొయ్యడ ప్రభాకర్, లోనె శ్రవణ్‌కుమార్, ఏదునూరి గట్టేశం, మేకల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

బచ్చన్నపేట,మే 23: ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని మండల వ్యవసాయ అధికారి రామారావు అన్నారు. శుక్రవారం మండలంలోని సాల్వపూర్‌లో 70 ఇళ్లు మంజూరు కావడంతో 36 ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభించారు. పనులు ప్రారంభించని వారికి నోటీసులు అందజేశారు. సాల్వపూర్ పైలెట్ గ్రామం కావడంతో 70 ఇళ్లు మంజూరయ్యాయని రామారావు తెలిపారు. లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశామన్నారు. ఇళ్ల నిర్మాణం ప్రారంభించకుంటే రద్దు చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మల్లికార్జున్, ఏఈ ఈశ్వర్, పంచాయతీ కార్యదర్శి మధు పాల్గొన్నారు.

## రేపు అథ్లెటిక్స్ ఎంపికలు

హనుమకొండ చౌరస్తా, మే 23 : హనుమకొండ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా అథ్లెటిక్ మీట్ అండర్-8,10,12 సంవత్సరాల బాయ్స్ అండ్ గర్ల్స్ ఎంపికలు ఈ నెల 25న హనుమకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం(జేఎన్ఎస్)లో నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర కార్యదర్శి సారంగపాణి తెలిపారు. ఎనిమిదేళ్ల వారికి 60, 200 మీటర్ల పరుగు, స్టాండింగ్ లాంగ్‌జంప్, టెన్నిస్‌బాల్ త్రో, 10 సంవత్సరాల వారికి 60, 300 మీటర్లు, స్టాండింగ్ లాంగ్ జంప్ ఉంటాయని తెలిపారు.

## ఏళ్లు గడుస్తున్నా రోడ్డును బాగు చేయరా..?

### అధ్వాన స్థితిలో సాగరం బీటీ రోడ్డు

జఫర్‌గఢ్ క్రాస్ రోడ్డు వరకు దెబ్బతిన్న రోడ్డు

జఫర్‌గఢ్, మే 23 : మండలంలోని సాగరం శివారు వడ్డెర కాలనీ నుంచి జఫర్‌గఢ్ ఎక్స్ రోడ్డు వరకు బీటీ రోడ్డు అధ్వాన స్థితికి చేరుకుంది. రోడ్డు మొత్తం గుంతలమయం కావడంతో వాహనదారులు నానా ఇబ్బందులు పడుతున్నారు. యేండ్లు గడుస్తున్నా రోడ్డును మరమ్మతు చేయకపోవడంతో స్థానికులు ప్రజాప్రతినిధులు, అధికారుల నిర్లక్ష్యాన్ని విమర్శిస్తున్నారు. వివరాల్లోకి వెలితే.. మండలంలోని సాగరం శివారు వడ్డెరకాలనీ నుంచి సాగరం మీదుగా జఫర్‌గఢ్, స్టేషన్ ఘ న్‌పూర్ వైపు వెళ్లే రోడ్లు గుంతలమయం అయ్యాయి. దీంతో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. గత ఎన్నికలకు ముందు రహదారులు బాగు చేస్తామని హామీ ఇచ్చిన ప్రజాప్రతినిధులు గెలిచాక ఇటువైపే రావడం లేదు. రహదారిపై మరమ్మతులు చేయకపోవడంతో వివిధ పనులపై మండల కేంద్రానికి వెళ్లే ద్విచక్రవాహనదారులు, ఆటోలు నడిపేవారు నరకయాతన పడుతున్నా రు. సైకిళ్లపై జఫర్‌గఢ్, స్టేషన్ ఘన్‌పూర్‌తో పాటు ఇతర ప్రాంతాలకు నిత్యం పెద్ద సంఖ్యలో వెళ్తుంటారు. సాగరం నుంచి జఫర్‌గఢ్ క్రాస్ రోడ్డు వరకు ప్రయాణం చేయాలంటే ప్రాణాలు అరచేత పట్టుకుని వెళ్లాల్సి వస్తుందని గ్రామస్తులు చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి మరోసారి బీటీ వేయాలని కోరుతున్నారు.

## ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలి

### అధికారులకు కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌బాషా ఆదేశం

గూడూరులో కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న షేక్ రిజ్వాన్‌బాషా

పాలకుర్తి, మే 23: ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ఆదేశించారు. శుక్రవారం మండలంలోని ఈరవెన్ను, గూడూరు గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోళ్లపై రైతుల నుంచి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ధాన్యంలో తేమ శాతాన్ని, రిజిస్టర్లను ఆయన పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గంలోని మూడు మండలాల్లో ఇప్పటికే ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ పూర్తయిందన్నారు. మిగతా రెండు కేంద్రాల్లో త్వరితగతిన ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. సేకరించిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలన్నారు. హమాలీలు, లారీల కొరత లేకుండా చూసుకోవాలని నిర్వాహకులను ఆదేశించారు. మరోవైపు బమ్మెరలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. సర్వే పారదర్శకంగా చేపట్టాలని అధికారులకు సూచించారు. అర్హులైన నిరుపేదలనే లబ్ధిదారులుగా ఎంపిక చేయాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లలో అవకతవకలకు పాల్పడితే అధికారులపై వేటు తప్పదని హెచ్చరించారు. ఆనంతరం పాలకుర్తిలో అగ్రోస్, ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేసి రిజిస్టర్లను తనిఖీ చేశారు. స్టాక్‌ను పరిశీలించారు. నకిలీ విత్తనాలపై అధికారులు దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. విత్తనాలను అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. మండల స్థాయి అధికారులు ఎప్పటికప్పుడు ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేయాలని సూచించారు. ఆయన వెంట తహసీల్దార్ కే నాగేశ్వరచారి, ఎంపీడీవో ఆవుల రాములు, ఎంపీవో రవీందర్, ఏడీఏ పరశురామ్, ఏవో శరత్‌చంద్ర, ఏఈవో దీపక్, అడ్డూరి భూపాల్‌రావు, రాపర్తి ఆంజనేయులు, ఆర్ఐ రాకేశ్, బ్యాంక్ సిబ్బంది వేల్పు ల వేణు, రణధీర్, సంపత్ పాల్గొన్నారు.

గొల్లపల్లిలో ఇసుక ట్రాక్టర్లను అడ్డుకుంటున్న స్థానికులు

## రెవెన్యూ అధికారుల అడ్డగోలు అనుమతులు

### గొల్లపల్లిలో ఇసుక ట్రాక్టర్లను అడ్డుకున్న స్థానికులు

దేవరుప్పుల, మే 23: ఇందిరమ్మ ఇండ్లు, ఇతర అవసరాల పేర రెవెన్యూ అధికారులు అడ్డగోలుగా అనుమతులిస్తుండడంతో మండలంలోని వాగుల నుంచి ఇసుక యథేచ్ఛగా తరలుతున్నది. ఈ నేపథ్యంలో శుక్రవారం మండలంలోని గొల్లపల్లిలో ఇసుక ట్రాక్టర్లను రైతులు అడ్డుకుని నిరసన తెలిపారు. దేవరుప్పుల మండలం నుంచి కొడకండ్ల, పాలకుర్తి మండలాలకు ఇందిరమ్మ ఇండ్లు, ఇతర పనుల పేర రెవెన్యూ శాఖ వందలాది ట్రాక్టర్ల ఇసుక తరలింపునకు అనుమతులిస్తున్నదని ఆరోపణలున్నాయి. దీంతో దేవరుప్పుల, గొల్లపల్లి, మన్‌పహాడ్, కడవెండి, చినమడూరు వాగుల నుంచి ఇసుకను తరలిస్తున్నారు. వాగు నుంచి ఇసుక తరలిస్తే భూగర్భ జలాలు అడుగంటుతున్నాయని, వాగు మీద ఆధార పడి తాము వ్యవసాయం చేస్తున్నామని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇలా అడ్డగోలుగా అనుమతులు ఇస్తే తాము ఊరుకునేది లేదని తేల్చి చెబుతున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం గొల్లపల్లి వాగు నుంచి కొడకండ్ల మండలం నెల్లిబండ తండాకు 25 ట్రాక్టర్లలో 50 ట్రిప్పుల ఇసుక తరలింపునకు తహసీల్దార్ ఆండాళు అనుమతి ఇచ్చారని తెలిసింది. గొల్లపల్లి వాగుకు ట్రాక్టర్లు రాగానే గ్రామస్థులు ఏకమై తమ వాగు నుంచి ఇసుకను తరలస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ విషయం ఎస్సై సృజన్‌కుమార్‌కు తెలియడంతో గొల్లపల్లికి చేరుకుని ఇసుక తరలింపునకు అనుమతి ఉందని, అడ్డుకోవద్దని వారికి తెలిపారు. అయినా రైతులు ససేమిరా అన్నారు. ఇలా ఇసుకను తరలిస్తే తాము వలసలు వెళ్లాల్సి వస్తుందని, పొలాలు పడావు పెట్టాల్సి వస్తుందని రైతులు తెలిపారు. చేసేదిలేక మరో చోటి నుంచి ఇసుక తరలించే ప్రయత్నం చేయగా అక్కడి రైతులు కూడా అడ్డుకోవడంతో ట్రాక్టర్లు వెనుతిరిగాయి. కాగా ఇసుక తరలింపునకు అనుమతులు ఇచ్చినా సద్వినియోగం కావడం లేదని, పక్కదారి పడుతున్నదని రైతులు చెబుతున్నారు. ఇకపై దేవరుప్పుల వాగు నుంచి కేవలం స్థానిక అవసరాలకే ఇసుక తరలింపునకు అనుమతులు ఇవ్వాలని. ఇతర ప్రాంతాలకు, మండలాలకు అనుమతులిస్తే ఊరుకునేది లేదని ఆయా గ్రామాల రైతులు స్పష్టం చేశారు.

## స్వామినాథన్ సిఫార్సులు అమలు చేయాలి

మాట్లాడుతున్న మోకు కనకారెడ్డి

పాలకుర్తి, మే 23: హరిత విప్లవ పితామహుడు స్వామినాథన్ సిఫార్సులను అమలు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని ఈరవెన్ను లో జరిగిన సీపీఎం రాజకీయ శిక్షణ శిబిరాల్లో ఆయ న మాట్లాడారు. సమగ్ర భూసర్వే మాత్రమే గ్రామాల్లో భూసమస్యలకు శాశ్వత పరిష్కారమన్నారు. ఆకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ప్రైవేట్ విద్యా సంస్థల్లో అధిక ఫీజులను అరికట్టాలన్నారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్యకర్తలకే ఇండ్లు మంజూరు చేయడం తగదన్నారు. నాయకులు చిట్యాల సోమన్న, మాచర్ల సారయ్య, సోమ సత్యం, మాసం పల్లి నాగయ్య, ఈదూనూరి మదార్, బెల్లి సంపత్, నాయిని శ్రీను, కౌడగాని మదార్, కందుల స్వప్న, బచ్చు శ్రీలత, తోటకూరి శాంతమ్మ, తొట రాజు, జక్కుల శోభన్‌బాబు, సోమనర్సయ్య, భిక్షపతి, బుచ్చయ్య పాల్గొన్నారు.

## ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తాం

ధాన్యం లాలీతో మార్కెట్ చైర్మన్ శివరాజ్ యాదవ్

జనగామ రూరల్, మే 23 : గ్రామాల్లో ఏర్పాటు చేసిఏన కొనుగోలు కేంద్రాల్లో చివరి ధాన్యపు గింజ వరకు కొనుగోలు చేస్తామని జనగామ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ అన్నారు. శుక్రవారం మండలంలోని శామీర్‌పేటలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి కావడంతో చివరి లారీని లోడ్ చేసి మిల్లుకు పంపారు. ఈ సందర్భంగా శివరాజ్ యాదవ్ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ధాన్యం కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. ఎక్కడైనా సమస్యలుంటే అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తున్నామన్నారు. శామీర్‌పేటలో 179 మంది రైతులు ధాన్యం విక్రయించగా, 18,105 బస్తాలు మిల్లుకు తరలించామని ఆయన తెలిపారు. ధాన్యం డబ్బులు మూడు రోజుల్లోనే రైతుల బ్యాంకు ఖాతాలో జమ చేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ నిర్వాహకులు స్వర్ణ, స్వరూప, లక్ష్మి, రైతులు ఉర్సుల కుమార్, యాదగిరి, భాస్కర్